


3లో

## తృటిలో తప్పిన
# పెను ప్రమాదం

* రాష్ట్రాన్ని వణికిస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదాలు
* భిక్కనూరు 44వ జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం
* మద్యం మత్తులో డ్రైవర్




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 16-11-2025

పేజీలు : 7


## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ విజయం

### కేటీఆర్, కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే భూపతిరెడ్డి విమర్శలు



6లో



5లో

### నాణ్యమైన చేప పిల్లలనే
## విత్తనాలుగా ఉపయోగించాలి

* ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



## విరాజిల్లుతున్న
# రెండవ షిర్డీ సాయి ఆలయం

- ఆహ్లాద వాతావరణంలో పుణ్యక్షేత్రం
- భక్తుల కోరికలు తీర్చే సాయినాథుడు
- ప్రతి గురువారం అన్నదానంతో సేవా పథకం



**బాన్సువాడ ఆర్.సి., నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**

తెలంగాణలో రెండవ షిర్డీగా ఖ్యాతి గడిస్తున్న బాన్సువాడ నియోజకవర్గం నెమ్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయం ప్రతీ రోజూ దినదినాభివృద్ధి చెందుతూ భక్తి క్షేత్రంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఆధ్యాత్మిక శోభతో, అహ్లాద వాతావరణంతో భక్తులను ఆకట్టుకుంటున్న ఈ పవిత్ర స్థలం ప్రాంతీయ ప్రజల గర్వకారణంగా నిలుస్తోంది. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ప్రతిష్ఠించిన భవ్యమైన తోరణం దర్శనమే భక్తుల హృదయాల్లో భక్తి రసాన్ని మేల్కొలుపుతుంది. దాని వెంటనే దర్శనమిచ్చే శ్రీకృష్ణుడు, వినాయకుడు, దత్తాత్రేయ స్వాముల విగ్రహాలు ఆలయ మహత్తును వ్యక్తం చేస్తాయి. గర్భగుడిలో ప్రవేశిస్తే, భక్తులున్న సమస్యలన్నీ తొలగిపోయినట్లుగా మనస్సుకు కలిగే ఆత్మీయ శాంతి అక్కడి ఆధ్యాత్మిక శోభకు నిదర్శనం. "కోరిన కోరికలు తప్పక తీరుతాయి" అన్న భక్తుల విశ్వాసం ప్రతీ రోజు మరింత బలపడుతూనే ఉంది. బంగారు కాంతులు విరజల్లుతున్న సాయినాథుడి విగ్రహం భక్తులను





తరువాయి 4లో

# నవీన్ యాదవ్ గెలుపు పై హర్షం



రామారెడ్డి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) : కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గిరెడ్డి మహేందర్ రెడ్డి,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ ని కలవడం జరిగింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజార్టీతో గెలవడం జరిగింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఎన్నో పన్నాగాలు వేసిన ప్రజల తీర్పు కాంగ్రెస్లు గెలిపించడమే ధ్యేయంగా ఈ గెలుపులో భాగంగా పాల్గొన్న నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాలు మహ్మద్ షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్, వీరికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



## జువ్వడి గ్రామ శివారులో సోలార్ ప్లాంట్ భూసర్వే
# అధికారుల పరిశీలన

గాంధారి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని జువ్వడి గ్రామ శివారులో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం అవసరమైన భూమిని శనివారం అధికారులు పరిశీలించారు. సోలార్ ప్రాజెక్టు కోసం చేపట్టిన భూసర్వే భాగంగా మండల అధికారులు, సోలార్ కంపెనీ ప్రతినిధులు సంయుక్తంగా పరిశీలన నిర్వహించారు.పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన ఈ ప్రాజెక్టులో భూమి అనువుకరత, భూభాగం విస్తీర్ణం, లేఅవుట్ ప్లాన్, సాంకేతిక అవసరాలు తదితర అంశాలను అధికారులు వివరంగా పరిశీలించినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో డీపీఎం సాయిలు, ఏపీఎం ప్రసన్నకుమార్, సాయిబాబాజీ సోలార్ కంపెనీ ప్రతినిధులు, జగదీప్ రామ్ రమణ పాల్గొన్నారు. అలాగే సీసీలు - గౌర్రె రాములు, శేఖర్, అకౌంటెంట్ సుధాకర్, వివోఏలు - రజనీకాంత్, గోపాల్ రావు, జిపిఓ గణేష్ కూడా హాజరై భూసర్వే పనులను సమన్వయం చేశారు.సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో స్థానికంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరగడమే కాక గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# బాధితురాలికి పర్సు అందజేత

రామారెడ్డి నవంబర్ 15 (ప్రజా జ్యోతి) : కాలభైరవ స్వామి వేడుకలకు విచ్చేసిన భక్తురాలు బాన్సువాడ కు చెందిన మేకల సాయిసురేఖ తన పర్సు ను పొగుట్టుకోగా ఆ పర్స్ స్థానిక కందూరి పెద్దలక్ష్మి కి దొరకగా పోలీస్ స్టేషన్ కు తెచ్చి ఇవ్వడం జరిగిందని, అందులో 20,000/నగదు కలదు.లక్ష్మి నిజాయితీ ని మెచ్చి పోలీస్ స్టేషన్ లో స్థానిక ఎస్సై సన్మానించడం జరిగింది.






## ఈ నెల 17,18 తేదీలలో
# 4వ మహాసభలను జయప్రదం చేయండి

*** సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : శనివారం జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా ముఖ్యుల సమావేశంలో చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు 10వ తేదీన జరిగిన జిల్లా మహాసభలో జిల్లా సమస్యలను పోరాటానికి మధ్యాహ్న భోజన కార్మిక సంగం జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అలాగే రాబోయే మూడు సంవత్సరాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల మీద ఎలాంటి పోరాటాలు చేయాలి ఇలాంటి ఉద్యమాలు నిర్వహించాలి కార్మికులకు రక్షణగా యూనియన్ ఎలా పనిచేయాలని నిర్ణయాలు చేయడానికి రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని కావున ప్రతి ఒక్క కార్మికులు ఈ నెల 17 18 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగే రాష్ట్ర మహాసభలలో పాల్గొని వాటిని జయప్రదం చేయాలని కామారెడ్డి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం కొత్త రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా నాయకులు కిష్టా గౌడ్, వెంకటేష్, సరస్వతి, ప్రమీల, దుర్గయ్య, పరశురాములు, కిష్టయ్య రెడ్డి, సోమలింగం, రామచంద్రం, వాణి, రాజమణి, తదితరులు పాల్గొన్నారు.




# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

*** జిల్లా ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి షేక్ సలాం**

నాగిరెడ్డిపేట్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి): వెనుక బడ్డ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఇంటర్మీడియేట్ నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ఆదర్శ జూనియర్ కళాశాలలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 85 ఇంటర్మీడియేట్ కళాశాలల్లో గాను మొదటి సంవత్సరం 10వేల 24 మంది ,ద్వితీయ సంవత్సరంలో 8731 మంది విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు.కళాశాలల్లో 80శాతం సిలబస్ పూర్తయిందని,ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతాయని,ఆలోపు విద్యార్థులకు సిలబస్ ను పూర్తిచేయాలని అధ్యాపకులను ఆదేశించారు.అధ్యాపకులు విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,వారి సామర్థ్యం తెలుసుకోవాలన్నారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారిపై శ్రద్ధ వహించి ముందుకు వెళ్లేలా ప్రోత్సహించాలన్నారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆయన సూచించారు.గత విద్యా సంవత్సరంలో జిల్లాలో 55శాతం ఉతీర్ణత సాధించామని,ఈ విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన తెలిపారు.నాగిరెడ్డిపేట ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్,ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

నాగిరెడ్డిపేట్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి): పోక్సో కేసులో నిందితుడిని పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.నిందితుడు ఈ నెల 13న మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడ్డాడు.దింతో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆ యువకుడిని ఎల్లారెడ్డి లో అదుపులో తీసుకొని దర్యాప్తు అనంతరం బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

మాచారెడ్డి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : కార్తీకమాసం ఏకాదశి సందర్భంగా చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు సుమారు 15 జంటలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి, నిజామాబాదు, సిరిసిల్ల తదితర జిల్లాలో నుండి భక్తులు వచ్చి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈ ఓ ప్రభురాంచంద్రం గుప్తా, ఆలయ అర్చకులు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, సిబ్బంది, వివిధ గ్రామాలలో నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.





## సరం పల్లి లో విజయ డైరీ ఆధ్వర్యంలో గేదెలకు టీకాలు

కామారెడ్డి రూరల్, నవంబర్ 15, ప్రజాజ్యోతి : సరంపల్లి లో విజయ డైరీ అధ్యక్షులు ఆకుల రవికుమార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈరోజు గేదెలకు గాలికుంటు టీకాను వేయడానికి క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది దీనిలో డాక్టర్లు రవి కిరణ్ శ్రీనివాస్ ప్రవీణ్ బాలు నలుగురు డాక్టర్లు క్యాంపులో పాల్గొన్నారు అలాగే కార్యదర్శి కంచర్ల రాజగోపాల్ కమిటీ సభ్యులు కొత్తూరు బాల్రాజ్ మామిళ్ల నర్సింలు సంగిశెట్టి నాగరాజు పెరిక శ్రీనివాస్ కొత్తూరి రాజు కుమార్ పోలు బాల్ నరసింహులు రైతులు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు



## జిల్లా ఉపాధి అధికారిగా మేకా కిరణ్ కుమార్

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : శనివారం ఉపాధి అధికారిగా కిరణ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందించినారు. పదవి బాధ్యతలు సక్రమంగా నిర్వహించి సమస్యలను తీర్చాలని కలెక్టర్ సూచించారు.

## గుర్జల్ లో విద్యుత్ షాక్ తో దూడ మృతి

గాంధారి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామంలో శనివారం మధ్యాహ్నం జరిగిన విషాద ఘటనలో రైతు సోరం వేణుకు చెందిన లేగ దూడ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిసింది. పొలానికి సమీపంగా ఉన్న విద్యుత్ తీగకు దూడ తగలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు రైతు వివరించారు.దూడ క్షణాల్లో కిందపడిపోవడంతో అక్కడికక్కడే గుమికూడిన రైతులు వెంటనే గ్రామ



లైన్మెన్‌కు సమాచారం చేరవేశారు. సమాచారం అందుకున్న వెంటనే లైన్మెన్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు.రైతు సోరం వేణు మాట్లాడుతూ, "పశువులు మా జీవనాధారం. ఇలాంటి ప్రమాదాలు భారీ నష్టాన్ని కలిగిస్తాయి. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి" అని కోరారు. దూడ నష్టానికి నష్టపరిహారం అందించాలని రైతు డిమాండ్ చేశారు.

## ఎన్నికల్లో మద్యం పంపిణీ: ప్రజాస్వామ్యానికే ప్రమాదం

* **రానున్న స్థానిక ఎన్నికల్లో పెను సవాలుగా మారినా మద్యం పంపిణీ**
* **మద్యం మత్తులో ఓటరు- అవినీతిపరులు అందలం పైకి**
* **స్వార్థపూరిత రాజకీయ విధానంలో మార్పు రావాలి**

భిక్కనూరు, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు సమీపిస్తుండడంతో మన భారత ప్రజాస్వామ్యంలో ఏ దేశంలో లేనంత అత్యంత కీలకమైన పాత్రను ఓటరు పోషిస్తున్నాడు. ఓటరు అనగానే విద్యావంతుడై ఉండాలన్న ఉద్దేశం ఏమీ లేదు, పరిస్థితిలకు అనుగుణంగా పరిసరాలను ప్రభావితం చేసే ప్రయోజకుడైన నాయకుడిని ఎన్నుకోగలిగే ఆలోచన సరళి ఉంటే సరిపోతుంది. ప్రతి విషయాన్ని నిస్సందేహంగా ప్రశ్నించే తత్వం ఓటర్కు ఉండాల్సిన ప్రధాన లక్షణం. ఓటు వేసే ముందు పార్టీలు ఇచ్చిన హామీలను, వారు పనిచేసిన విధి విధానాలను, గతంలో చేసిన రికార్డులను పరిశీలించాల్సిన అవసరం నేటి ప్రజాస్వామ్యంలో చాలా అవసరం. అభ్యర్థి విద్యార్హతతో పాటు, నేర చరిత్రను గురించి ప్రజాసేవలో వారికి ఉన్న అనుభవాన్ని,వారి వ్యక్తిత్వ వివరాలను కచ్చితంగా తెలుసుకోవాలి. ఓటు వేసే వ్యక్తిని గురించి కుటుంబ సభ్యులతో, స్నేహితులతో సమీక్షించిన తర్వాతనే నిర్ణయం తీసుకునే పూర్తి స్వేచ్ఛ ఓటర్కు ఉంది.కులంతో, మతంతో పనిలేదు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడే వ్యక్తి అయితే చాలు అన్న ఒక్క కోణంలో చూసి నాయకుడిని నిర్దేశించుకోవాలి. ప్రశ్నించే తత్వాన్ని స్వాగతించిన నాయకుడే అసలైన లీడర్ అవగలుగుతాడు కాబట్టి తాత్కాలిక ప్రలోభాలకు లొంగకుండా మద్యం, డబ్బు ఇతర వస్తువులకు లొంగి ఓటు వేయడం ద్వారా మన భవిష్యత్తుతో పాటు,పిల్లల భవిష్యత్తును కూడా తాకట్టు




పెట్టడమే అన్న విషయాన్ని మర్చిపోవద్దు. ఒకవేళ అభ్యర్థి మనల్ని ప్రలోభాలకు గురి చేస్తూ మద్యం డబ్బు పంపిణీ చేస్తున్నాడు అంటే మన పతనానికి పునాదులు మనమే వేసుకుంటున్నాము అని గ్రహించి, జాగ్రత్తతో వ్యవహరించాల్సిన సమయం ఎన్నికల సమయం కాబట్టి ప్రతి ఓటరు చాలా తెలివిగా వ్యవహరించి సరైన నాయకున్ని ఎన్నుకునే సువర్ణ అవకాశాన్ని చేజార్చుకోవద్దు. భావితరాల భవిష్యత్తును పణంగా పెట్టవద్దు. తస్మాత్ జాగ్రత్త.....

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

* **రాష్ట్రాన్ని వణికిస్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదాలు**
* **భిక్కనూరు 44వ జాతీయ రహదారిపై తప్పిన ప్రమాదం**
* **మద్యం మత్తులో డ్రైవర్**




భిక్కనూరు, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సిద్ధ రామేశ్వర నగర్ రైల్వే స్టేషన్ దగ్గర వేగం తగ్గించడం కొరకు భిక్కనూర్ పోలీసు వారు NH 44 వ జాతీయ రహదారి పైన మట్టితో నింపిన ఇనుప డ్రమ్ములు పెట్టారు.అదిలాబాదు నుండి బెంగళూరు వైపు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు నెంబర్ AR01W5459 కలిగి అక్కడికి రాగానే ఆ డ్రమ్ములకు ఢీకొట్టడంతో బస్సులో దాదాపు 20 నుండి 30 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులకు ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. ఎస్సై ఆంజనేయులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా డ్రైవర్ మద్యం సేవించి వాహన నడుపుతున్నట్లుగా గుర్తించారు. అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు వేసామని తెలిపారు .ఎవరికి ఎటువంటి ప్రాణహాని జరగకపోవడంతో ప్రయాణికులు అంతా ఊపిరి పీల్చుకున్నారు.





## క్రీడాకారిణికి క్రీడా దుస్తులు అందజేత

నాగిరెడ్డిపేట్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తూ రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడలకు ఎంపికైనా క్రీడాకారిణికి శనివారం పిడి సబాత్ కృష్ణ దంపతులు ఆట దుస్తులతో పాటు షూస్ ను అందజేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి 69 వ నెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఎల్లవ్వకు తల్లితండ్రులు లేకపోవడంతో పదవ తరగతి విద్య ముగిసే వరకు తనకు సంబందించిన ఆర్థిక అవసరాలను తాము భరిస్తామని తెలిపారు. కాగా గత సంవత్సరం నెట్ బాల్ లో రజత పథకంను సాధించిన వెన్నెల, అర్చన, మనుశ్రీ లను శాలువాతోసన్మానించారు. అనంతరం గ్రామస్థులు సభాత్ కృష్ణ దంపతులకు అభినదించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభించిన
# సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్

ప్రజా జ్యోతి నవంబర్ 15, నిజామాబాద్ జిల్లా : జక్రాన్ పల్లిమండలం తొర్లికొండ గ్రామంలో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహార కార్యక్రమాన్ని శనివారం నాడు ప్రారంభించారు. గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయాన్నే ఉచితంగా బ్రేక్‌ఫాస్ట్ అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. గ్రామ పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం, ఆరోగ్యాన్ని మెరుగుపరచడం తమ ప్రధాన ధ్యేయమని సత్య సాయిఅన్నపూర్ణ ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. పిల్లలకు రోజూ ఇడ్లి, ఉప్మా, ఖిచిడీ, దళియా వంటి పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ప్రత్యేక మెనూ రూపొందించినట్లు ట్రస్ట్ వర్గాలు వివరించాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ— ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల్లోని విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై మంచి ప్రభావం చూపుతాయని అభినందించారు. స్థానిక ఉపాధ్యాయులు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే హాజరు శాతం, చదువు ఫలితాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. గ్రామంలో ప్రారంభమైన ఈ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. “ఉదయాన్నే రుచి కాగా, ఆరోగ్యంగా ఉండే అల్పాహారం అందుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది” అని పలువురు విద్యార్థులు తెలిపారు. తొర్లికొండ గ్రామంలో ప్రారంభమైన ఈ పౌష్టికాహార సేవ స్థానికంగా మంచి ఆదరణ పొందుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ ఎంఈఓ శ్రీనివాస్ పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు లక్ష్మణ్ పటేల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గంట అశోక్ మండల అధ్యక్షులు కార్యదర్శులు మామిడి గోపి రవీందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లింగన్న సురేందర్ రెడ్డి హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి వీడిసి సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



## విరాజిల్లుతున్న
# రెండవ షిర్డీ సాయి ఆలయం

- ప్లాద వాతావరణంలో పుణ్యక్షేత్రం
- భక్తుల కోరికలు తీర్చే సాయినాథుడు
- ప్రతి గురువారం అన్నదానంతో సేవా పథకం



**బాన్సువాడ ఆర్.సి., నవంబర్ 15 (ప్రజా జ్యోతి)**

తెలంగాణలో రెండవ షిర్డీగా ఖ్యాతి గడిస్తున్న బాన్సువాడ నియోజకవర్గం నెమ్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయం ప్రతీ రోజూ దినదినాభివృద్ధి చెందుతూ భక్తి క్షేత్రంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఆధ్యాత్మిక శోభతో, అహ్లాద వాతావరణంతో భక్తులను ఆకట్టుకుంటున్న ఈ పవిత్ర స్థలం ప్రాంతీయ ప్రజల గర్వకారణంగా నిలుస్తోంది.

ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ప్రతిష్ఠించిన భవ్యమైన తోరణం దర్శనమే భక్తుల హృదయాల్లో భక్తి రసాన్ని మేల్కొలుపుతుంది. దాని వెంటనే దర్శనమిచ్చే శ్రీకృష్ణుడు, వినాయకుడు, దత్తాత్రేయ స్వాముల విగ్రహాలు ఆలయ మహత్తును వ్యక్తం చేస్తాయి. గర్భగుడిలో ప్రవేశిస్తే, భక్తులున్న సమస్యలన్నీ తొలగిపోయినట్లుగా మనస్సుకు కలిగే ఆత్మీయ శాంతి అక్కడి ఆధ్యాత్మిక శోభకు నిదర్శనం. “కోరిన కోరికలు తప్పక తీరుతాయి” అన్న భక్తుల విశ్వాసం ప్రతీ రోజు మరింత బలపడుతూనే ఉంది.

బంగారు కాంతులు విరజల్లుతున్న సాయినాథుడి విగ్రహం భక్తులను ఆకర్షిస్తూ, ఆలయ ప్రాంగణాన్ని దివ్య కాంతులతో నింపుతోంది. సాయినాథుడు మనిషి రూపంలో కనబడుతున్నట్టు కనిపించే ఆ విగ్రహం భక్తుల్ని మంత్రముగ్ధుల్ని చేస్తోంది. ఆలయం చుట్టూ ఏర్పాటు చేసిన ప్రదక్షిణ మార్గంలో సాగుతూ సరస్వతి అమ్మవారి ఆలయం దర్శనం కలగడం మరింత ఆధ్యాత్మికతను అనుభూతి పరుస్తుంది.

“సబ్కా మాలిక్ ఏక్” అని బోధించిన సాయినాథుని జీవన విధానాన్ని ప్రతిబింబించే మరో ప్రత్యేక శిల్పం ఆలయంలో ఉంది. గ్రామంలో బిక్షాటన చేస్తున్నట్టుగా, పెద్ద పాత్రలో భక్తులు సమర్పించిన బియ్యాన్ని స్వీకరిస్తున్న సాయి విగ్రహం భక్తులను ఆకట్టుకుంటోంది. సాయినాథుని నిరాడంబరత, సేవాభావం ఈ శిల్పంతో ప్రతిఫలిస్తుంది.

ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంచభూత శివాలయం కూడా భక్తులకు మరో ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తోంది. ఆలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన విస్తృత పార్క్ లో కుటుంబ సభ్యులతో కలిసి భక్తులు సేదతీరే అవకాశముంది. పచ్చని పచ్చదనం, మంచు వాతావరణం, పరిశుభ్రమైన పరిసరాలు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి.

మెయిన్ రోడ్డుకు పక్కనే ఆలయం ఉండటం, బస్సు సౌకర్యం అందుబాటులో ఉండటం వల్ల రాష్ట్రం నలుమూలల నుండి మాత్రమే కాదు, పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుండటం విశేషం. ప్రతి గురువారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం ద్వారా వేలాది మంది భక్తులు ప్రసాదం స్వీకరిస్తున్నారు.

భక్తి, సేవ, శాంతి, ఆధ్యాత్మికత ఈ నాలుగు అంశాలు కలిసిన పుణ్య క్షేత్రంగా నెమ్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయం తెలంగాణకు రెండవ షిర్డీగా వెలుగొందుతూ సాయి భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తోంది.





# భైరవ పూర్ లో సైబీరియన్ కొంగలు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ జిల్లాలో సైబీరియన్ కొంగలు సందడి చేశాయి. మోపాల్ మండలం భైరవపూర్ లోని కుంటల్లో శుక్రవారం కొండలు అటూ ఇటూ తిరుగుతూ కనిపించాయి. కొంగలు వాతావరణానికి తగినట్లు వలస వెళుతుంటాయి. అలాగే ఇక్కడికి వచ్చినట్లు స్థానికులు తెలిపారు. అవి కొత్తగా కనిపించడంతో అక్కడున్నవారు వాటిని తమ ఫోన్లలో బంధించారు ఇలాంటి కొంగలను చూడడం ఇదే మొదటిసారి అంటున్నారు.





# నాణ్యమైన చేప పిల్లలనే విత్తనాలుగా ఉపయోగించాలి

*** ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

ఎడపల్లి నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : చెరువుల్లో చేప ఉత్పత్తి పెంచాలంటే తప్పనిసరిగా నాణ్యమైన చేప పిల్లలను మాత్రమే విత్తనాలుగా ఉపయోగించాలని ప్రభుత్వ ప్రధాన సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం జానకంపేటలోని అశోక్ సాగర్ చెరువులో చేప పిల్లలను విడిచే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 100 శాతం రాయితీతో చేప పిల్లలను మత్స్యకార సంఘాలకు పంపిణీ చేస్తున్నట్లు గుర్తు చేశారు. పంపిణీ చేసే చేప పిల్లల నాణ్యతపై అధికారులు కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. నాణ్యత లోపిస్తే వాటిని వెంటనే తిరస్కరించి పంపించాలని ఆదేశించారు. నాసిరకపు విత్తనాల సరఫరాకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు దిశానిర్దేశం చేశారు. మండల స్థాయి అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీవోలు తనిఖీలు జరిపి మత్స్యకారులకు నాణ్యమైన విత్తనాలు చేరేలా చూడాలని సూచించారు. మత్స్యకారులకు ప్రజలూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, మత్స్య సహకార శాఖ ఏడి ఆంజనేయస్వామి, ఎఫ్డిఓ నాయక్ మొయినుద్దీన్, మత్స్య సహకార సంఘ ప్రతినిధులు శ్రీనివాస్, హనుమంతు, బాలు, నాయకులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, అమనుల్లా, కిషన్ గౌడ్, జయవర్ధన్ గౌడ్, బంజ శంకర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ ప్రొసీడింగ్ కాపీలు అందజేత



కమ్మర్ పల్లి, నవంబర్ 15, ప్రజా జ్యోతి : కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం రోజున 11 మంది లబ్ధిదారుల కు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపిలు అందజేయడం జరిగిందని ఎంపీడీఓ రాజ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో సచివాలయం కార్యదర్శి గంగా జమున, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సింగిరెడ్డి శేఖర్, గణేష్ గౌడు, నిమ్మ ప్రసాద్, బుచ్చి మలయ్య, కాంగ్రెస్ నాయకులు కిషన్ గౌడు, పూజారి శేఖర్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో మహిళల కథలు - వికాసం

# విస్తృతి వైవిధ్యం పై సదస్సు




నిజామాబాద్ రూరల్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) : తెలంగాణ విశ్వవిద్యాలయంలో సాహిత్య అకాదెమీ, తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో "తెలంగాణ మహిళల కథలు వికాసం, విస్తృతి, వైవిధ్యం" అనే అంశంపై శనివారంతెలంగాణవిశ్వవిద్యాలయంలో సింపోసియం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు సాహిత్య అకాదెమీ బెంగుళూరు శాఖ కార్యక్రమ నిర్వాహకులు చంద్రశేఖర రాజు.టి.ఎస్. స్వాగతోపన్యాసం పలికారు.తెలంగాణ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల డీన్, సదస్సు నిర్వహకులు ఆచార్య కరిమిండ్ల లావణ్య ప్రారంభోపన్యాసంలోఅందరిని ఉత్సాహపరుస్తూ ఉపన్యాసించారు.

మొత్తం ప్రపంచంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఎంతో ప్రభావం చూపించిందని, రైతాంగ పోరాటమే తెలంగాణ మహిళలు కథలు రచించడానికి ప్రేరణ ఇచ్చిందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా ఆచార్య కరిమిండ్ల లావణ్యరచించిన సాహితీ కిరణాలు అనే సాహితీ కిరణాలు (విమర్శన వ్యాసా లు అనే సంపుటిని ఎస్వీ సత్యనారాయణచేతుల మీదుగా ఆవిష్కరించారు.

ప్రారంభ సమావేశంలో సాహిత్య అకాదెమీ జనరల్ కౌన్సిల్ సభ్యులు ఆచార్య ఎస్వీ. సత్యనారాయణ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూతెలంగాణ మూలాలు తెలంగి, తెలుగు నుండి వచ్చాయన్నారు.

తెలంగాణ తొలితరం కథకులుగా వట్టికోట ఆళ్వారుస్వామి నిలుస్తారని తెలిపారు. మొదటి సమావేశానికి తెలుగు అధ్యయన శాఖ ఆచార్యులు పి. కనకయ్యఅధ్యక్షత వహిస్తూ తెలంగాణలో మాత్రమే కాదు తెలుగు సాహిత్యంలోనే ఎంతో మంది స్త్రీలు చరిత్రలో నిలిచిపోయారని, వారి జీవితాలను ఆధారంగా చేసుకుని వారిపై కథలు, నవలలు వెలువడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆచార్య వంగరి. త్రివేణితొలి తరం కథలు (1956 వరకు) అనే అంశం పైన పత్ర సమర్పణలో తొలితరం తెలంగాణ కథల గురించి ప్రారంభం నుండి 1956 వరకు వెలువడిన కథలను గురించి పేర్కొన్నారు. తెలుగు సాహిత్యంలోనే తొలి కవయిత్రిగా మొల్ల కనిపిస్తుంది అని చెప్తారు. కానీ ఆమె కంటే ముందే కుప్పాంబిక రచనలు చేసిందని పేర్కొన్నారు. కథా సాహిత్యానికి గురజాడను ఆద్యుడుగా పేర్కొంటారు కానీ ఆయనకంటే ముందే తెలంగాణ ప్రాంతం నుండి కథలు వెలువడ్డాయని పేర్కొన్నారు. తెలుగులోనే తొలి కథా రచయిత బండారు అచ్చమాంబనిలుస్తారని పేర్కొన్నారు. ఆంధ్రుల పరిపాలన మూలంగా తెలంగాణ సాహిత్యం వెలుగులోకి రాలేకపోయిందని వివరించారు.

ఎన్. సంధ్యారాణి 1956 నుండి 1970 మధ్య సంది యుగంలో నిలబడిన కథ సాహిత్యాన్ని గురించి పాత్ర సమర్పణ చేశారు. యశోద రెడ్డిఅచ్చమైన తెలంగాణ భాషలో తెలంగాణ చరిత్రను సంస్థిని తెలిపేలా కథలు రాశారని చెప్పారు ఆనాటి కథలు స్త్రీ పురుష సంబంధాల గురించి కథలను ఎక్కువగా వచ్చాయని రూపుమాటి కుటుంబాలకు సంబంధించిన కథలను కూడా సంధి యుగంలో వెలువడ్డాయని పేర్కొన్నారు.

ఎన్. రజినితన పత్ర సమర్పణలో 1971 నుండి 1995 మధ్యకాలంలో విలువడిన కథల గురించి పాత్ర సమర్పణ చేశారు. రచయితలు పుట్టిన కాలాన్నే కాదు వారు చైతన్యం పొంది రచనలు చేసిన కాలాన్ని ప్రామాణికంగా చూడాలని వారి జీవితం కంటే కూడా వారి సాహిత్య జీవితం ఎలా ప్రారంభమైందనే విషయాలని ప్రామాణికంగా తీసుకొని వారి రచనకు ప్రోత్సాహం ఎక్కడ నుంచి లభించిందో దానినే మన సాహిత్యానికి పునాదిగా స్వీకరించాలని పేర్కొన్నారు. స్త్రీలు రచయితలుగా ప్రాచీర్యం పొందకపోవచ్చు కానీ వారి కథలలో వస్తువు మాత్రం ఎంతో వైవిధ్యంతో కూడుకొని ఉందని రాసిన కథా రచయితలు అందరూ కూడా అద్భుతమైన కథల వివరించాలని అందులో విప్లవకథలను కూడా విలువరించిన వారు ఉన్నారని పేర్కొన్నారు.

వెల్దండి శ్రీధర్ తన పత్ర సమర్పణలో సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను కేంద్రంగా చేసుకుని కథలు వెలువడ్డాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం భాష, సాహిత్యం కూడా విస్తృతంగా అభివృద్ధి చెందిందని, సామాజిక, సాంస్కృతికపరమైన మార్పును మనమంతా ఉద్యమం ద్వారా సాధించామని తెలిపారు.

2014 నుండి 2025 మధ్య కాలంలో సుమారు 56 మంది రచయిత్రులు ఆక్టివ్ గా కథలు రాస్తున్నారని ఈ సదస్సుకోసం వారు 108 కథలను పరిశీలించానని అందరూ అద్భుతమైన కథలు రాస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ కథా రచయిత్రులు అటు ఆనాడు తెలంగాణలో ఉన్న ఆధిపత్యాన్ని, ఇటు కుటుంబంలో స్త్రీలపై ఉన్న ఆధిపత్యాన్ని ఏక కాలంలో చిత్రిస్తూ కథలు రచించిన ఉద్యమకారులన్నారు.

ఆంధ్ర ప్రాంత కథా సంపుటాలను వెలువరించిన కాలంలో ఆంధ్రులు తెలంగాణ ప్రాంతం నుండి వచ్చిన కథలను ఎక్కువగా స్వీకరించకుండా తెలంగాణ ప్రాంతం నుండి అనుకున్నంత స్థాయిలో సాహిత్యం వెలువడడం లేదనే విమర్శలు చేశారని పేర్కొన్నారు. అందుకు సమాధానంగానే 2013 నుండి సంగిశెట్టి శ్రీనివాస్, వెల్దండి శ్రీధర్ గార్లు కలిసి తెలంగాణ ప్రాంతం నుండి వెలువడుతున్న కథలలో ఉత్తమ కథలను స్వీకరించి కథా సంపుటాలను ప్రతి సంవత్సరం వెలువరిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం అమరులైన అమరవీరులమీద, నోట్ల మార్పిడి మీద, ఆర్టీసీ కార్మికుల ఆత్మహత్యలమీద కథలు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహాలక్ష్మి పథకం క్రింద స్త్రీల ఉచిత బస్సు ప్రయాణాల మీద కథలు రావడం లేదని, ఇలాంటి ఇతివృత్తలను ఎన్నుకుని స్త్రీలే కథలు రాయాల్సిన ఆవశ్యకత ఉందని సందేశం ఇచ్చారు.

రెండవ సమావేశంలో ఎం. దేవేంద్ర 1995 నుండి 2014 వరకు రెండు దశాబ్ధాల కథానికలం గురించి పత్ర సమర్పణ చేశారు. 1995 తర్వాత తెలంగాణ కథాసాహిత్యంలో ఒక ప్రత్యేక అస్తిత్వ ఉద్యమాల ఉనికి కనిపిస్తుందని ప్రాంతీయ అస్తిత్వ చైతన్యం, మన భాష, మన యాస, మన సంస్కృతి వంటి వాటిని తెలంగాణ కథా రచయిత్రులు వస్తువులుగా స్వీకరించి తమ కథా రచన చేశారని వివరించారు.

ముగింపు సమావేశానికి ప్రముఖ రచయిత్రి, విమర్శకులు ఆచార్య ముదిగంటి సుజాత రెడ్డివిచ్చేసి తెలంగాణ కథ ప్రారంభ దశ నుండి వికాస దశకు చేరుకున్న సందర్భాన్ని, స్త్రీల కథా రచనకు బీజాలుగా నిలిచిన సందర్భాలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ విశ్వ విద్యాలయ విద్యార్థినీ, విద్యార్థులు నిజామాబాద్ జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి తెలుగు భాషోపాధ్యాయులు, సాహిత్యాభిమానులు హాజరయ్యారు.




## బోధన్‌లో AIMIM కార్యకర్తల సంబరాలు

ఎడపల్లి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో AIM IM పార్టీ ఐదు స్థానాల్లో విజయం సాధించిన నేపథ్యంలో శనివారం బోధన్ పట్టణంలోని AIMIM పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ AIMIM పట్టణ అధ్యక్షుడు మీరు ఇలియాస్ మాట్లాడుతూ బీహార్‌లో ఐదు సీట్లు రావడం పార్టీ నాయకత్వం, ముఖ్యంగా అసదుద్దీన్ ఓవైసీ కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, కౌన్సిలర్ స్థానాల్లో AIMIM పోటీ చేసి విజయాలు సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అహ్మద్ బిన్ మోసిన్, ఉమర్, మాజీ వైస్ చైర్మన్ హబీబ్ ఖాన్, మాజీ కౌన్సిలర్లు అత్తర్, అఖిల్ ఫారూకి, ఎండి ఆదిల్, హాజీ బిల్డర్, సీనియర్ నాయకులు సాలాం చౌస్, ముస్తాక్ అహ్మద్, షేర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

ఇందల్వాయి నవంబర్ 15 (ప్రజా జ్యోతి న్యూస్) : ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన కిషన్ కేతు మండల అధ్యక్షుడు ఎల్ఐసి గంగాధర్ వాళ్ళ అమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం పరామర్శించారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్ఐసి గంగాధర్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించిన సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన మలావత్ పూర్ణ కుటుంబాన్ని శనివారం పరామర్శించి దళిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మలవత్ పూర్ణ తండ్రి దేవదాస్ అనారోగ్యంతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందగా అదే రోజు కామారెడ్డి ఆసుపత్రిలో బాధిత



కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. గతంలో అధికారంలో ఉండి మలావత్పూర్ణకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించలేదని ఆ గ్రామ వ్యక్తం చేశారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మలావత్ పూర్ణకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్. మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి. ఇందల్వాయి సింగిల్ విండో చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, నల్లవెల్లి సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆరేపల్లి దశరథ. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతిలాల్. సిరికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సీనియర్ నాయకులు తదితరులున్నారు



### ఆదర్శ పాఠశాల, కళాశాలను తనిఖీ చేసిన
## జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి

నిజామాబాద్ రూరల్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ కళాశాల ను జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి రవికుమార్ ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ వీరిరువురు శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది. తరగతి గదులను, గ్రంథాలయం, ప్రయోగశాల, మౌలిక వసతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ విజయం
## కేటీఆర్, కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే భూపతిరెడ్డి విమర్శలు

నిజామాబాద్ రూరల్: నవంబర్ 15 (ప్రజాజ్యోతి) : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం మంత్రులు ఎమ్మెల్యేలు పార్టీ కార్యకర్తలు నాయకులు పది రోజులు కష్టపడి పని చేశారు. వారికందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. సిరికొండ మండలం పాకాల గ్రామంలో శనివారం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ విజయం పై నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పందించారు. ఎన్నికల ప్రచారం సమయంలో కేటీఆర్, కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రజలు పట్టించుకోలేదని ఆయన అన్నారు. ప్రచారంలో భారీ సమావేశాలు, బలమైన వ్యాఖ్యలు చేసినా ప్రజలను ప్రభావితం చేయలేకపోయారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "కేటీఆర్, కిషన్ రెడ్డి ఇద్దరూ జూబ్లీహిల్స్‌లో మాటల మోత మోగించారు. డబ్బుంది కదా అని



విర్రవీగారు కానీ ప్రజలు చూసింది హామీలు కాదు... పనులే. చివరికి ప్రజల తీర్పే నిజమైనది" అని ఆయన వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు అభివృద్ధిని ప్రామాణికంగా తీసుకుని నిర్ణయం తీసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై నమ్మకమే ఈ విజయం తీసుకువచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ఎర్రగడ్డ ప్రాంత ప్రజలకు సేవలు మరింత వేగంగా అందేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కూడా స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఫలితం రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని, ప్రజల ఆశలకు తగ్గట్టుగా పాలన కొనసాగుతుందని భూపతిరెడ్డి నమ్మకం వ్యక్తం చేశారు. కేటీఆర్ దమ్ముంటే రాజీనామా చేసి సిరిసిల్లలో మళ్లీ పోటీ చెయ్ గెలిచేది ఎవరు చూస్తాం హనీ కేటీఆర్ కు సవాల్ విసిరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాకారం రవి, జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, రూరల్ యూత్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్, తెడ్ల లక్ష్మణ్, నల్ల బుచ్చన్న, శ్రీధర్, కిషోర్ గౌడ్, సీనియర్ నాయకుడు దేగం సాయన్న, యూత్ ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, మొట్టల రామ్, ఆసిఫ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బాకారం సంతోష్, డిచ్పల్లి ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్ నవీన్ గౌడ్ తదితరులు న్నారు.

## ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి 14 రోజుల రిమాండ్



హైదరాబాద్: దేశ వ్యాప్తంగా పలు సినిమాలు, ఓటీటీ కంటెంట్లను పైరసీ చేస్తున్న ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవికి నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కూకట్‌పల్లిలోని ఓ ఫ్లాట్‌లో ఉండగా రవిని.. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇవాళ నాంపల్లి కోర్టులో హాజరు పర్చగా.. న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో అతన్ని చంచల్‌గూడ జైలుకు తరలించారు. సినిమాలు పైరసీ చేసి ఇమ్మడి రవి రూ.కోట్లు సంపాదించిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధికి పునాది

* **జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం**
* **మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి**




ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 15 : తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్,ప్రత్యర్థి అభ్యర్థులతో బరిలో నిలిచి భారీ మెజార్టీతో విజయం సాధించడం వర్షించ దగ్గ విషయమని ఇందల్వాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపిముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడుతూ అభివృద్ధి పనులలో పురోగతి సాధించడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి సహకరించాలన్నారు.



## పోత్నూర్ మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్, నవంబర్, 15 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం పోత్నూర్ గ్రామాన్ని సందర్శించి, ఇటీవల మరణించిన మాజీ సర్పంచ్ గాండ్ల నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, వారి కష్టసుఖాల్లో ప్రభుత్వం తమతో ఉంటుందని హామీ ఇచ్చారు.మాజీ సర్పంచ్ సేవలను గుర్తుచేసుకుంటూ, గ్రామ అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "గ్రామానికి సేవ చేసిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరం. కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే సందర్శనతో కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, డిసిస్ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు గంగారెడ్డి లియాక పార్టీ నాయకులు కూడా ఎమ్మెల్యేతో కలిసి ఉన్నారు.



## తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాకింగ్‌కు గురైంది. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుంటే.. ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ కనిపిస్తోంది. PDF ఫైల్స్‌కు బదులు.. BDG SLOT అనే బెట్టింగ్ సైట్ తెరుచుకుంటోంది. ఈవిషయంపై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పూడ్చిన కలువాను చూసి వాహనం ఆపి పరిశీలించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం సిరికొండ మండల పరిధిలో పర్యటిస్తుండగా, రహదారి పక్కన పూడ్చిన కలువా కనిపించడంతో వాహనాన్ని ఆపి స్వయంగా పరిశీలించారు.కలువా పూడ్చిన విధానంపై స్థానికులు వ్యక్తం చేసిన అసంతృప్తిని తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులను పిలిచి పరిస్థితిని వివరంగా అడిగారు. అక్కడున్న స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న రైతు బాడాల గంగాధర్ ను వద్ద గూర్చి అడిగి తెలుసుకున్నారు. కలువా పక్కన మట్టిని పూడ్చడంతో నీళ్లు వెళుతున్నాయ అని తెలుసుకున్నారు. రహదారి అంచు బలహీనంగా ఉండడం వంటి అంశాలను, వెంటనే సరిచేసేలా సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేశారు. రాత్రి వేళల్లో వాహనాలకు ప్రమాదం లేకుండా హెచ్చరిక బోర్డులు, బ్యారియర్లు ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, గొల్ల ఎర్రన్న, సీనియర్ నాయకుడు దేగం సాయన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్.. ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

హైదరాబాద్: డిసెంబరులో ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ రామకృష్ణారావు ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష నిర్వహించారు. విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ ఈ సమ్మిట్‌లో ప్రధాన అంశమని తెలిపారు. రాష్ట్రం సాధించిన అభివృద్ధితో పాటు.. భవిష్యత్ ప్రణాళికలను ప్రపంచం ముందుంచేందుకు ఇది మంచి



అవకాశమని సీఎస్ పేర్కొన్నారు. సదస్సులో వివిధ రంగాలకు చెందిన సుమారు 1300 మంది పాల్గొంటారని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఐటీ నిపుణులు, గ్లోబల్ ఇన్వెస్టర్లు, దౌత్య ప్రతినిధులు, క్రీడా, సినీ ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు వివరించారు. సీఐఐ, ఫిక్కి, నాస్కామ్, అసో చామ్, బ్యాంకింగ్, ఆర్థిక సంస్థల ప్రతినిధులు హాజరవుతారన్నారు. సమ్మిట్‌లో ఆడియో, వీడియో ప్రజంటేషన్లు, గ్రాఫిక్, యానిమేటెడ్ వీడియో ప్రదర్శనలతో కూడిన 70 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమీక్షలో ఉన్నతాధికారులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, సవ్యసాచి ఘోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం: కేటీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో తమ కార్యకర్తపై జరిగిన దాడిని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఖండించారు. రహమత్‌నగర్‌లో తమ పార్టీ కార్యకర్త రాకేశ్‌ను పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఫలితాలు వచ్చి 24 గంటలు దాటక ముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోందని విమర్శించారు. తాము కూడా అనేక ఎన్నికల్లో గెలిచామని.. కానీ ఇలా దాడులు చేయలేదన్నారు. "విజయ గర్వంతోనే కాంగ్రెస్ వాళ్లు శుక్రవారం ఊరేగింపు నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. దాడికి హస్తం పార్టీ పూర్తిగా బాధ్యత వహించాలి. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్‌లో గెలిచారు. కాంగ్రెస్ గూండాయిజం కొనసాగితే ప్రజలే బుద్ధి చెబుతారు" అని కేటీఆర్ హెచ్చరించారు. రహమత్ నగర్‌లో భారత రాష్ట్ర సమితి కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలపాలైన ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స జరుగుతోంది. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

